క్లుప్తంగా

మృతురాలికి ఘన నివాళి



అనిత మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఆదిమూలపు విశాల్

పొన్నలూరు: మండలంలోని రాజోలుపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మల్లెల శ్రీహరి భార్య అనిత ఆదివారం మరణించడంతో మంత్రి సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ సోమవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేలు నగదు అందజేసి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మార్తాల వెంకటేశ్వరరెడ్డి, డీలర్ రూబేన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐజక్ డేవిడ్, నేలపాటి పెద్దులు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో ఈ-క్రాప్ నమోదు జాబితా

సింగరాయకొండ(మర్రిపూడి): ఈ-క్రాప్ నమోదు జాబితా వివరాలు ఆర్‌బీకేల్లో ఉన్నాయని, తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చని సర్పంచ్ మలినేని ఇందిర తెలిపారు. సింగరాయకొండ మండలం కనుమళ్ల పంచాయతీలోని ఆర్‌బీకే వద్ద సోమవారం 2023–24 రబీ సీజన్‌లో ఈ-క్రాప్ నమోదుపై గ్రామసభ, సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ఉద్యానవన సహాయకులు కె.వేణు, కనుమళ్ల సొసైటీ చైర్మన్ మలినేని వెంకటేశ్వర్లు, ఈఓ ఎం సునీత, వీఆర్‌ఓ విజయ, రైతులు పాల్గొన్నారు.

విధులకు వెళ్తూ ఉపాధ్యాయుడు మృతి



ఉపాధ్యాయుడు శంకర్(ఫైల్)

మర్రిపూడి: మండలంలోని శివరాయునిపేట ఏపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న పాదిలి శంకర్(61) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన పాదిలి శంకర్ శివరాయునిపేట ఎంపీపీ స్కూల్లో ఎస్‌జీటీగా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు బస్టాండ్‌కు వచ్చారు. గుండెల్లో నొప్పిగా ఉందని చెప్పి నేరుగా ఇంటికి వెళ్లి మంచంపై కాసేపు పడుకున్నారు. నొప్పి తీవ్రత అధికమై శంకర్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కళ్లముందే పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడు శంకర్‌కు భార్య, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. ఆయన భౌతికకాయానికి ఎంఈఓ రంగయ్య, యూటీఎఫ్ నాయకులు ఆర్.గురవయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ లింగయ్య, సీహెచ్ కోటేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం

పామూరు: మండల వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో జరుగుతుందని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొంటఅఋఖఋఱఉ. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొనాలని కోరారు.

దేవస్థానానికి రూ.1.20 కోట్ల నిధుల మంజూరు

హనుమంతునిపాడు: చిన్నగొల్లపల్లి లక్ష్మీ చెన్నకేశవ దేవస్థాన పునఃనిర్మాణానికి రాష్ట్ర దేవాదయ శాఖ రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. కమిటీ సభ్యులు సానికొమ్ము జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్ కాశిరెడ్డి మాట్లాడుతూ సీజీఎఫ్ గ్రాంట్ రూ.కోటి, మ్యాచింగ్ గ్రాంట్‌గా రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు.

జగనన్నతోనే సువర్ణ పాలన

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణయాదవ్, చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా..అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధి కల్గించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో సోమవారం చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న అమలు చేసిన నవరత్నాల పథకాల లబ్ధిని వివరించారు. ప్రతి వీధిలో, ప్రతి గడపలో దద్దాల నారాయణకు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సువర్ణ పాలన అందుతున్నట్లు చెప్పారు. నవరత్నాల పథకాలతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం చేయాలని ఆకాంక్షించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగుతున్నట్లు చెప్పారు. జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, హుస్సేన్‌పురం సర్పంచ్ దద్దాల మంజుభార్గవి, న్యాయవాది మద్దిబోయిన విద్యా యాదవ్, కె.లక్ష్మీ మోహన్, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, శ్రీరాం సతీష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. తొలుత స్థానిక వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, కోదండ రామ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వార్డులో వైస్ చైర్మన్ పులిశాంతి గోవర్ధన్‌రెడ్డిలు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.



ఆలయంలో పూజలు చేస్తున్న నేతలు

కనిగిరి రూరల్: సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు.. మనమంతా కలిసి సమిష్టిగా సైనికుల్లా పని చేద్దాం కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురేద్దాం అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



రైతులకు టార్పాలిన్ పట్టలు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

- మంత్రి ఆదిమూలపు సురేష్

జరుగుమల్లి: ప్రజలకు ప్రభుత్వ సేవలందిచే సచివాలయం దేశానికే ఆదర్శమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని చింతలపాలెం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ సచివాలయ భవన సముదాయాన్ని బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి మంత్రి సురేష్, సోమవారం ప్రారంభించారు. సచివాలయం, రైతు భరోసా, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమాన్ని ఓర్చుకోలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లుతూ, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం మంచి చేస్తే ఆదరించాలని కానీ ఆక్షేపించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. పదేళ్లుగా టీడీపీ ఎమ్మెల్యే స్వామి కొండపి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కొండపి నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొండపి నియోజకవర్గంలో చేపట్టాల్సిన పనులు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రత్యేక మేనిఫెస్టోను రూపొందిస్తున్నామని, ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపిస్తే అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఒక్క అవకాశం ఇస్తే తానేంటో నిరూపించుకుంటానన్నారు. చింతలపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2.6 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కొండపి ఇన్‌చార్జిగా నియమితుడినైన రెండు నెలల్లోనే ప్రజా సమస్యల పరిష్కారానికి వేగంగా అడుగులు వేసినట్లు తెలిపారు. అనంతరం చింతలపాలెం గ్రామ రైతులకు టార్పాలిన్ పట్టలు, నీళ్ల డ్రమ్ములను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులతోపాటు మంత్రి తనయుడు ఆదిమూలపు విశాల్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బత్తిన మదన మనోహర్, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షుడు కొమ్మాలపాటి మధు, మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షులు దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకురాలు పల్లా అనూరాధ, సర్పంచులు వేల్పుల హరిబాబు, కసుకుర్తి పున్నారావు, చుండూరి సురేష్, చుండి శ్రీనివాసరావు, కసపర్తి శేషారెడ్డి, కొండూరి ప్రశాంతరెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

భక్తిశ్రద్ధలతో మహా మృత్యుంజయ హోమం



పూజల్లో పాల్గొన్న కనిగిరి డీఎస్పీ, సీఐ, నాయకులు, భక్తులు



మిట్టపాలెంలో రథోత్సవంలో భక్తులు

- వైభవంగా అశ్వవాహనంపై గ్రామోత్సవం

సీఎస్‌పురం(పామూరు): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో 3వ రోజు సోమవారం రుత్వికులు పప్పు శ్రీకాంత్‌శర్మ, మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మలు మహా మృత్యుంజయ ఆయుష్య హోమం వేదమంత్రాలతో నిర్వహించారు. ముందుగా స్వామి మూల విగ్రహమూర్తికి, ఉత్సవ మూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు చేశారు. అనంతరం రాత్రికి నారాయణస్వామి ఉత్సవమూర్తికి పల్లకి సేవ నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమహావిష్ణుమూర్తి, నారాయణస్వామి ఉత్సవమూర్తులకు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా అశ్వవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. పూజల్లో కనిగిరి డీఎస్పీ ఆర్.రామరాజు, దేవాదాయ ధర్మాదాయశాఖ సంయుక్త కమిషనర్ ఎన్‌వీఎస్‌ఎన్ మూర్తి, సీఐ యం.రామానాయక్ పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ జి.నరసింహ బాబులు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎస్సై బి.ప్రేమ్‌కుమార్, ముడుమాల నారాయణరెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సుబ్బమ్మ, గోపాల్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర కేజీ రూ.230

కొండపి(మర్రిపూడి): కొండపి మండల కేంద్రంలోని పొగాకు బోర్డులో సోమవారం నిర్వహించిన వేలం కేంద్రంలో అత్యధిక ధర కేజీ 230 రూపాయలు పలికినట్లు నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. 286 బేళ్లు వేలానికి రాగా వివిధ కారణాలతో 23 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. 14 కంపెనీలు వేలంలో పాల్గొనగా 34,846.60 కేజీల కొనుగోలుతో రూ.80.14 లక్షల వ్యాపారం సాగిందని వివరించారు.

కొండపిలో వైఎస్సార్ సీపీదే విజయం



పార్టీలో చేరిన కుటుంబాలతో మంత్రి సురేష్



వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి సురేష్

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి, మంత్రి సురేష్
- టీడీపీ, జనసేన నుంచి 50 కుటంబాలు మంత్రి సమక్షంలో పార్టీలో చేరిక

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ధీమా వ్యక్తం చేశారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డు సెంటర్‌లో షేక్ సుల్తాన్ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి టీడీపీ, జనసేన పార్టీలను వీడి 50 కుటుంబాలు మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి మంత్రి సురేష్ కండువాలు కప్పి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారి సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. జనసేన, టీడీపీ పొత్తు వారినే చిత్తు చిత్తుగా ఓడిస్తుందన్నారు. ప్రతిపక్షాలకు వైఎస్సార్ సీపీ బలమేంటో చూపించే సమయం ఎంతో కాలం లేదన్నారు. వైఎస్సార్ సీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ పటేల్ ఆధ్వర్యంలో సింగరాయకొండ పంచాయతీకి చెందిన టీడీపీ మండల మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ జిలానిబాషా, షేక్ పఠాన్ బాషా, షేక్ నాగూర్, షేక్ ఖాజా హుస్సేన్, షేక్ సుల్తాన్, పఠాన్ మస్తాన్, షేక్ షబ్బీర్, సయ్యద్ ముస్తాక్, షేక్ ఫైరోజ్, షేక్ ముజీమిల్, పఠాన్ ఫారుల్, పఠాన్ సల్మాన్, షేక్ నజీర్, షేక్ జలీల్, షేక్ ముజీబ్, షేక్ కాలేషా, పఠాన్ జిలాని, షేక్ సనావుల్లా, షేక్ బుజ్జి భాషా, మసనం నవీన్, షేక్ జహంగీర్, షేక్ బుజ్జీ తో కలిపి 25 కుటుంబాలు, అలాగే వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ షేక్ సుల్తాన్ పర్యవేక్షణలో మూలగుంటపాడు, సోమరాజుపల్లి పంచాయతీ నర్రావాని పాలేనికి చెందిన టీడీపీ జనసేన సానుభూతిపరులు జనసేన నాయకుడు షేక్ నాగూర్, ధన్యాసి మహాలక్ష్మి, కసుకూరి సునీతతో సహా 25 కుటుంబాలు వైఎస్సార్ సీపీ చేరాయి. డోలుపర్తి వెంకటేశ్వర్లు, డోలుపర్తి సుబ్బరత్నం, డోలుపర్తి పోలయ్య, దగ్గుమాటి వెంకాయమ్మ, కసుకుర్తి పిచ్చమ్మ, చొప్పర లక్ష్మమ్మ, తమ్మిశెట్టి లక్ష్మి, పాలపర్తి సుజాత, పాలపర్తి నర్సమ్మ, మేడికొండ లక్ష్మమ్మ, దగ్గుమాటి రాజకుమారి, తుమ్మ రాజేశ్వరి,తిరుపతి రమణమ్మ, చొప్పర తిరుమల, దగ్గుమాటి క్రిష్ణ, పటం కోటేశ్వరరావు, పలుపులేటి గోపి, దగ్గుమాటి అశోక్, దగ్గుమాటి గిరిప్రసాదు, కసుకుర్తి లక్ష్మయ్య, దానం కోటేశ్వరరావుకు మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, షేక్ సలీంబాషా, షేక్ కరీం, షేక్ నౌషాద్, షేక్ నియాజ్, షేక్ అబిద్‌ఆలీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

14 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీకి చెందిన శీలం సాయి బ్రహ్మేంద్ర, అల్లరి కోటేశ్వరరావు, అల్లరి నగేష్‌తో కలిపి 14 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి సోమవారం ఉదయం సింగరాయకొండలోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి నచ్చి వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు కొనసాగుతోందని, కొండపిలో విజయ ఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీటీసీలు శీలం శ్రీనివాసులు, బాపట్ల రమణమ్మ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుక్కా కిర ణ్‌కుమార్, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, సుదర్శి వెంకట్రావు, కె హనుమంతరావు పాల్గొన్నారు.

అజాత శత్రువు మాల్యాద్రిచౌదరి



బీయంసీ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పామూరు: పామూరుకు చెందిన సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ మాజీసభ్యుడు బొల్లా మాల్యాద్రి చౌదరి ప్రథమ వర్ధంతి సోమవారం ఆయన నివాసంలో నిర్వహించారు. వర్ధంతి సభలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ మంచి రాజకీయ మిత్రుని, ఆప్తుని కోల్పోయామన్నారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, బొట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఎల్.ఎన్.పురం సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, ఉపసర్పంచ్ గోళ్ల వెంకటేశ్వర్లు, మిరియం రామారావు, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి భైరవకోనలో ప్రత్యేక బందోబస్తు

- డీఎస్పీ రామరాజు



భైరవకోనలో శివరాత్రికి బందోబస్తు, భద్రతపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న డీఎస్పీ రామరాజు

సీఎస్‌పురం(పామూరు): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 8వ తేదీ శుక్రవారం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం భైరవకోనకు భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న దృష్ట్యా భైరకకోనలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఈమేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి డీఎస్పీ ఆర్.రామరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఎస్పీ పామూరు సీఐ రామానాయక్‌తో కలిసి భైరవకోన క్షేత్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు, స్థానికులు సిద్దు వెంకటరెడ్డి పలువురితో భక్తుల వసతులు, వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు ప్రాంతాలపై చర్చించారు. భక్తులకు ట్రాఫిక్ పరంగా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఎస్పీ ఆలయ కమిటీకి సూచించారు. ప్రత్యేక గస్తీ ఏర్పాటుచేయాల్సిన ప్రాంతాలపై వారితో చర్చించారు. ముందుగా మండలంలోని నారాయణ స్వామి ఆలయం వద్ద కూడా ట్రాఫిక్, భద్రతపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్సై బి.ప్రేమ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

పామూరు: ఆటోల్లో నిబంధనలను అతిక్రమించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం రామానాయక్ అన్నారు. పామూరులోని పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రి ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆటోడ్రైవర్లు నిబంధన పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలిపి ఉంచడం ద్వారా నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీంతో పాదచారులు, ద్విచక్రవాహనదారులు, బస్, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. సీఐ వెంట ఎస్సై ఎం సైదుబాబు, సిబ్బంది ఉన్నారు.

పూరిల్లు దగ్ధం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని ఎలికవారిపల్లిలో సోమవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు, రెండు వరి గడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన నలగాటి రామకృష్ణ చెత్త కాలుస్తుండగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న పిచ్చమ్మ ఇంటికి నిప్పంటుకొని కాలి బూడిదైంది. పిచ్చమ్మ ఇంటి పక్కన ఉన్న గురుబ్రహ్మం, లక్ష్మణ వరిగడ్డి వాములకు మంటలంటుకొని కాలిపోయాయి. ప్రమాదంలో రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

నూరుశాతం పోలియో చుక్కలు

పామూరు: మండలంలో పల్స్ పోలియో నూరుశాతం పూర్తి చేయనున్నట్లు డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం నాటికి ఐదేళ్ల లోపు పిల్లలకు 99.7 శాతం పూర్తయిందన్నారు. మొదటిరోజు నిర్దేశిత కేంద్రాల్లో వేయగా, రెండో రోజు హెచ్‌డబ్ల్యూసీ సెంటర్‌తో పాటు ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది పల్స్‌పోలియో చుక్కలు వేశారు. డాక్టర్ ఎ.రవళి ప్రియాంక, డాక్టర్ హరిబాబు, రాజమోహన్‌రావు, జె.సురేష్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కొండపిలో 99 శాతం పల్స్ పోలియో

కొండపి(మర్రిపూడి): కొండపి మండల పరిధిలో సోమవారానికి 99 శాతం పల్స్ పోలియో పూర్తయినట్లు పెట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.అనూష తెలిపారు. మండలంలో ఐదేళ్ల లోపు చిన్నారులు 3,748 మంది ఉండగా.. ఆదివారం ఒక్కరోజే జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, స్థానిక నాయకులు ఆరికట్ల కోటిలింగయ్య, గొట్టిపాటి మురళి సహకారంతో 3,642 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. రెండో రోజు సోమవారం 76 మందికి పోలియో చుక్కలు వేశామని, మిగిలిన 30 మందికి మంగళవారం వేస్తామని చెప్పారు. ఎంపీహెచ్‌ఈఓ ఎం.రవిబాబు, సూపర్‌వైజర్ ఎం.నరసింహం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో నూరుశాతం పల్స్ పోలియో చుక్కలు పూర్తయినట్లు డాక్టర్ దార్ల సందీప్ తెలిపారు. సోమవారం ఇంటింటికీ తిరిగి చిన్నారులకు చుక్కలు వేశారు. పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమాన్ని డాక్టర్ సందీప్ , సీహెచ్‌ఓలు పరిశీలించారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ

పొన్నలూరు: గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి స్థలం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో సోమవారం ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా లబ్ధిదారుల పేరుపై ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి వారికి సర్వ హక్కులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారన్నారు. మండలంలో మొత్తం 1297 మందికి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసి పట్టాలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలపర్తి శాంతి, పంచాయతీ కార్యదర్శి ఇండ్లా హరినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



పొన్నలూరులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు